ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.07.10.2025 సమయం.1810 గంటలు

ముఖ్యాంశాలు

1. చిన్న, సన్నకారు రైతులు సమగ్ర సాంకేతిక విధానాలు ప్రారంభించడంతో తెలంగాణ రాష్ట్రం డిజిటల్ వ్యవసాయంలో అగ్రగామిగా నిలవడమే లక్ష్యంగా పని చేస్తోందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.
2. కాళేశ్వరం కమిషన్ నివేదికపై దాఖలైన పిటీషన్ల పై విచారణను తెలంగాణ హైకోర్టు నవంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది.
3. తెలంగాణ రాష్ట్రం వరి పంట ఉత్పత్తిలో రికార్డు సృష్టిస్తోందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
4. గిరిజన నాయకుడు కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు.

SRIDHAR BABU

చిన్న, సన్నకారు రైతులు సమగ్ర సాంకేతిక విధానాలు ప్రారంభించడంతో తెలంగాణ రాష్ట్రం డిజిటల్ వ్యవసాయంలో అగ్రగామిగా నిలవడమే లక్ష్యంగా పని చేస్తోందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు సచివాలయంలో జర్మనీకి చెందిన - HHI - సంస్థ ప్రతినిధులతో సమావేశం తరువాత మాట్లాడుతూ మంత్రి... కృత్రిమ మేధా, ఐఓటి, ఆధునిక సమాచార వ్యవస్థల వినియోగం ద్వారా వ్యవసాయం మరింత లాభదాయకంగా, పర్యావరణ అనుకూలంగా మార్చాలన్న దృష్టితో ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు. దీనితోపాటు, పంట పెట్టుబడులను, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించే విషయంలో కూడా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని చెప్పారు. ఈ సంస్థ వేములవాడ సమీపంలోని మూడు గ్రామాల్లో గత రెండేళ్లుగా ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న వ్యవసాయ విధానాలు సత్ఫలితాలను ఇవ్వడంతో ఈ ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేయాలని మంత్రి – జర్మన్ సంస్థను కోరారు.

PN

HC

కాళేశ్వరం కమిషన్ నివేదికపై దాఖలైన పిటీషన్ల విచారణను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నవంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ పిటీషన్లపై తమ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసేందుకు మరింత సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన తరువాత తమ సమాధానాన్ని దాఖలు చేయాల్సిందిగా కోర్టు - మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు సూచించింది.

DESK

UTTAM KUMAR

తెలంగాణ రాష్ట్రం వరి పంట ఉత్పత్తిలో రికార్డు సృష్టిస్తోందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన ఈరోజు హైదరాబాద్ లో ఆ శాఖకు చెందిన సీనియర్ అధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... ఈ ఖరీఫ్ లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 148.30 లక్షల టన్నులకు చేరుకుందని, ఇది స్వతంత్ర భారతదేశంలో గత రికార్డులను అధిగమించినట్లయిందని పేర్కొన్నారు. గత దశాబ్దాలుగా రాష్ట్రంలో అనుసరిస్తున్న సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణ, సౌకర్యాల పెరుగుదలతో పాటు, వరి ఉత్పత్తిలో అనుసరించిన ఉత్తమ విధానాల ద్వారా ఇది సాధ్యమైందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ నూతన కమిషనర్ గా నియమితులైన స్టీఫెన్ రవీంద్రతో పాటు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

పిఎన్

PONGULETI

రాష్ట్రంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం విజయవంతంగా అమలు జరుగుతోందని, దీనివల్ల వేలాది పేద కుటుంబాలకు లబ్ది చేకూరుతోందని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఇటీవల అస్వస్థతకు గురై, బెంగుళూరులో కోలుకుంటున్న ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను – మంత్రి కలుసుకొని, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని వివరించారు. ఈ పథకం అమలు ప్రక్రియ, లబ్దిదారుల ఎంపిక, గృహ నిర్మాణానికి అయ్యే ఖర్చు వంటి వివరాలను ఖర్గే – మంత్రి పొంగులేటిని అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణం పథకం కింద పేద లబ్దిదారు సొంతంగా ఇంటిని నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల నగదు సహాయాన్ని కల్పించడం దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమే అని మంత్రి – ఖర్గేకు వివరించారు.

PN

రాజన్న సిరిసిల్ల జిల్లా

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తమకు ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా లబ్దిదారు నీరటి కిరణ్ కుమార్ అన్నారు.

(సౌండ్ బైట్ – కిరణ్ కుమార్)

పిటిసి రాజన్న సిరిసిల్ల

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

CEO

జూబ్లీహిల్స్ శాసనసభ స్థానం ఉప ఎన్నికకు షెడ్యూల్ ను ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల ప్రధానాధికారి ఈరోజు హైదరాబాద్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నూతన ఎన్నికల సంస్కరణల కింద ఈ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, సమర్ధవంతంగా - ఓటర్ కు వెసులుబాటును పెంచే విధంగా నిర్వహించడం ఈ సంస్కరణల ముఖ్య ఉద్దేశం. కృత్రిమ మేధ, జిపిఎస్ పర్యవేక్షణతో సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల అక్రమాలు జరగకుండా నివారించవచ్చని తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణ బృందాలు తీసుకునే చర్యలతో పాటు, నూతన సాంకేతిక వ్యవస్థల ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత విభాగాల సన్నద్ధతను సిఈఓ సమీక్షించారు.

PN

TRIBUTES

గిరిజన నాయకుడు కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్దనున్న ఆయన విగ్రహానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... కొమరం భీమ్ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. గిరిజన ప్రజల ఆత్మ గౌరవం, హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్ ను కీర్తిస్తూ... రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు.

PTC HYD

కొమరం భీమ్ – అడ్లూరి (సౌండ్ బైట్)

ఆదివాసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. అసిఫాబాద్ జిల్లాలోని కెరమేరి మండలం, జోడేఘాట్ లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... ఆదివాసీల అభివృద్ధి కోసం 740 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు.

(సౌండ్ బైట్ - లక్ష్మణ్)

అసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే - కొమరం భీమ్ చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులర్పించారు.

PTC KAF

భద్రాద్రి - కొమరం భీమ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐటీడీఏ పీవో రాహుల్ కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

పిటిసి భద్రాద్రి కొత్తగూడెం

యాదాద్రి భువనగిరి

కొమురం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కలెక్టర్ హనుమంతరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పిటిసి యాదాద్రి

WEATHER

రాగల 5 రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. గడిచిన 24 గంటల్లో మంచిర్యాల, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైందని, అలాగే పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసాయని ఆ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు హైదరాబాద్, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఈ మధ్యాహ్నం నుండి భారీ వర్షం కురుస్తోంది.

PN

KTR

కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 22 నెలల అధికార కాలంలో ప్రజలకిచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, కాంగ్రెస్ పార్టీ తిరిగి వారిని ఓట్లు ఎలా  అడుగుతుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 22 నెలలైనప్పటికీ, కొత్తరోడ్లను నిర్మించలేదని, ఉన్న రోడ్లను సరిగా నిర్వహించలేకపోతోందని ఆయన ఆరోపించారు.

PN

ఖరీఫ్ - యాదాద్రి

యాదాద్రి జిల్లాలో 2025–26 ఖరీఫ్ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సుమారు 322 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పిటిసి యాదాద్రి

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

| ALL INDIA RADIO : HYDERABAD<br>REGIONAL NEWS BULLETIN 7th OCT, 2025 | | |
|---|---|---|
| **SDP:HR** | **(Released at 16:37)** | **PAGE NO: 01** |

**SRIDHAR BABU:** State Minister for IT Duddilla Sridhar Babu said Telangana aims to emerge as a leader in digital agriculture by integrating cutting-edge technologies with small and marginal farmers. Speaking after a meeting with representatives of Germany's Fraunhofer Heinrich Hertz Institute (HHI) at the Secretariat today, the Minister said the government's vision is to make agriculture more profitable, sustainable, and climate-resilient through the use of Artificial Intelligence (AI), the Internet of Things (IoT), and advanced data-driven systems. He said his government is working with a clear commitment to reduce cultivation costs and minimise use of chemical inputs and added. the goal is to help small and marginal farmers adopt technology that improves productivity, reduces financial burden, and protects the environment. He urged the German institute to expand the project across the State to reach more farmers. PN 12

**HC:** The Telangana High Court today adjourned the hearing on the petitions filed over the Kaleshwaram Commission report to November 12. The State government sought additional time to file its counter-affidavit. The court directed former Chief Minister Chandrashekar Rao, former minister Harish Rao, former chief secretary S.K. Joshi, and senior IAS officer Smita Sabharwal

to file their reply counters after the government submits its counter. The interim orders in the case have been extended until November 12. DESK 7

**KTR:** BRS Working President K T Rama Rao accused it of failing to fulfill even a single promise made during the past 22 months of its rule. He questioned as to why the Congress was seeking votes again when it had betrayed every section of society. In a media statement issued today, he said the people—especially those in Hyderabad—understood deception and incompetence of Congress party and voted against it in the Assembly elections. KTR alleged that in 22 months, the government neither built new roads nor maintained existing ones. PN 7

**WEATHER:** Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in Telangana in the next five days. The Meteorological Centre said in its daily weather report today said southwest monsoon was normal over Telangana. Heavy rainfall occurred at isolated places in Mancherial, Nalgonda, Nirmal, Nizamabad, Warangal districts of the State during the last 24 hours. Rain occurred at a few places over Telangana during the same period, the report added. PN 7



**ELECTION COMMITTEE:** As part of the Bye-Election to the Jubilee Hills Assembly Constituency, Hyderabad District Election Officer & GHMC Commissioner R.V. Karnan has constituted a District Grievance Committee with Additional Commissioner GHMC, K A. Mangathayaru as chairperson with 2 members. The Committee will handle complaints, monitor cash seizures and ensure adherence to the Model Code of Conduct (MCC) throughout Hyderabad District.MSL 9

**CEO:** Chief Electoral Officer Sudharshan Reddy said the upcoming bye-election would be conducted under new electoral reforms introduced by Election Commission of India, which are being rolled out for the first time during the Bihar Assembly Elections and the bye-elections to eight Assembly constituencies across the country. The reforms aim to enhance voter convenience, transparency, and efficiency in the conduct of elections. CEO was addressing the representatives of various political parties in Hyderabad today. The meeting follows announcement of the schedule for Jubilee Hills Assembly Constituency Bye-Election. The key measures includes, Real-time voter turnout monitoring through digital dashboards and mobile apps for transparent information flow. Use of Artificial Intelligence (AI)-based surveillance and GPS-enabled monitoring for sensitive polling stations to prevent malpractice. Stricter enforcement of the Model Code of Conduct (MCC) through technology-enabled monitoring

teams among other measures. The CEO reviewed the preparedness of various departments to ensure the conduct of free, fair, inclusive, and peaceful elections. PN 15

**TRIBUTES:** State Panchayat Raj Minister Danasari Anasuya Seethakka paid floral tributes to the statue of tribal icon Komaram Bheem on the Tank Bund today on the occasion of his 85th death anniversary. The event was organised by the Tribal United Forum Telangana. Minister Seethakka garlanded the statue of Komaram Bheem and raised the slogan, "Johar Komaram Bheem. Speaking on the occasion, the Minister said the state government has decided to officially observe Komaram Bheem's death anniversary across Telangana. She said the programs are being held State-wide in a grand manner to honour the legendary tribal leader who fought for self-respect and the rights of his people. PTC/HYD 9



**PREZ :** President Droupadi Murmu has said that the country's Armed Forces demonstrated the strength of jointness and strategic foresight during Operation Sindoor. She said that calibrated, tri-service response resulted in effective synergy which dismantled the terror infrastructure across the line-of-control. President Murmu said this while addressing the faculty and course members of the 65th National Defence College Course at Rashtrapati Bhavan today. She said that India is engaged in transforming the Armed Forces into a technologically-advanced, combat-ready force capable of multi-domain integrated operations.NSD 8

**ADD TRIBUTES:** Komaram Bheem, District Collector Venkatesh Dothre paid floral tributes to the statue of the tribal freedom fighter at Jodeghat. Superintendent of Police, Project Officer (ITDA), District Forest Officer, Additional Collector, ASP, and several other officials also participated in the programme and offered their respects to the revolutionary leader.PTC/KAF 5

**PONGULETI:** State Revenue Minister Ponguleti Srinivasa Reddy today said that Indiramma Housing Scheme is being implemented successfully across the State, benefiting thousands of poor families. The Minister, who called on AICC President Mallikarjun Kharge, who is recovering from a recent illness in Bengaluru, briefed him about progress of scheme. Kharge inquired in detail about the implementation process, payment mechanism, selection of beneficiaries, and the cost per housing unit. The Minister explained that Telangana is the only State in India where poor are being provided assistance of 5 lakh rupees to construct their own homes under the initiative, an official statement said. PN 9

**MEDIATION:** As part of nationwide campaign 'Mediation for the Nation', aimed at resolving pending cases through mediation across all levels of the judiciary. the Telangana State Legal Services Authority, referred a total of 6,923 cases for mediation between July 1 and September 30. Of these, 575 cases—spanning matrimonial disputes, domestic violence, accident claims, cheque bounce, and other civil matters—were successfully settled through amicable resolution, an official statement said today. The campaign was aimed to promote faster, cost-effective, and relationship-preserving alternatives to traditional litigation. PN 8



**VP-MEETING:** Vice President and Rajya Sabha Chairman C P Radhakrishnan is holding meeting with floor leaders of different political parties in the Rajya Sabha at Parliament House today. This is Radhakrishnan's first meeting with party leaders after assuming charge as Chairman of the Rajya Sabha last month. The objective of this meeting is to discuss and decide on how to encourage smooth and orderly debate and to seek suggestions from members on how to ensure smooth conduct of House proceedings, with minimum disruptions and maximum discussion. Leader of the House in Rajya Sabha JP Nadda, Ministers of State for Parliamentary Affairs Arjun Ram Meghwal and Dr L Murugan, Congress leader Pramod Tiwari and members of other political parties attending the meeting. NSD

**HEADLINES**

1. President Droupadi Murmu says country's Armed Forces demonstrated the strength of jointness and strategic foresight during Operation Sindoor.
2. Telangana High Court adjourns hearing on petitions over PC Ghose Kaleshwaram Commission report to November 12.
3. State Minister for IT Duddilla Sridhar Babu says Telangana aims to emerge as a leader in digital agriculture by integrating cutting-edge technologies with small and marginal farmers.
4. The 85th death anniversary of tribal Icon Komaram Bheem is being observed across the State. Minister Danasari Anasuya Seethakka paid floral tributes to the statue of Komaram Bheem on Tank Bund.